**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.15-06-2018.**

# విదేశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన రెండు కేసులలో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో 2014వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెంబర్లు. 86-99/2014 సెక్షన్ 420 ఐపిసి** రెండు కేసులలో నిందితుడైన ఉప్పులూరి ప్రభాకర్(62)కు ఈ రోజు అనగా ది.15.06.2018న 3వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు నిందితునకు రెండు కేసులలో రెండు సంవత్సరం జైలు శిక్ష మరికు రూ.4,000 జరిమాన విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ది.5.02.2014వ తేది కోక శ్రీదేవి అనుఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమెతో పాడు మరో నలుగురికి విదేశాలలో అనగా యునైటెడ్ కింగ్ డంలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి ఐదుగురి దగ్గర నుండి రూ.5 లక్షలు వసూలు చేసి మోసం చేయడం జరిగింది.

ఇదే విదంగా టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ది.09.02.2014వ తేది బళ్ళా సుభాషిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమెతో పాటు మరో ఐదుగురికి విదేశాలలో అనగా కెనడా షాపింగ్ మాల్స్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి ఆరుగురి దగ్గర నుండి రూ.6 వేలు వసూలు చేసి మోసం చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తుచేయడం జరిగింది. .

దర్యాప్తులో భాగంగా నిందితుడైన ఉప్పులూరి ప్రభాకర్(62)పై కేసు నిరూపించ బడటంతో, 3వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ పి.తిరుమలరావు గారు ఈ రోజు అనగా ది.15.06.2018న నిందితునకు రెండు కేసులలో 2 సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.4,000 జరిమానా విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ అమీద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో రెండు కేసులలో 18 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---